డైలీ హెల్త్ డైరీ



హోమియో...

# ఒళ్లంతా పులిపిర్లు... తగ్గేదెలా?



**డాక్టర్ రాజశేఖర్,**
**ప్యూర్‌కేర్ హోమియోపతి**

నాకు 70 ఏళ్లు. ఐదు సంవత్సరాల నుంచి నా భుజాలు, ఛాతీ పైన ఎర్రగా కందిబద్దల్లా పులిపిర్లు వస్తున్నాయి. వాటివల్ల ఎలాంటి ఇబ్బంది లేదు. ఈ మధ్యే చేతులపై కూడా వస్తున్నాయి. ఇవి పూర్తిగా తగ్గడానికి హోమియోలో మందులు ఉంటే తెలియజేయండి.

– మోహన్‌రావు, బాపట్ల

పులిపిర్లు హ్యూమన్ పాపిలోమా వైరస్ ఇన్‌ఫెక్షన్ వల్ల వస్తాయి. అయితే పై వైరస్ ఇన్‌ఫెక్షన్ సోకిన ప్రతివారిలోనూ రావాలని చెప్పలేం. కొందరిలో కుటుంబ తత్వాన్ని బట్టి పులిపిర్లు వస్తుంటాయి. కొన్నిసార్లు ఎక్కువగా ఆలోచించడం వల్ల మానసిక ఒత్తిడికి గురైనప్పుడు రోగనిరోధక శక్తి తగ్గడంతో బాటు వైరల్ ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా పులిపిర్లు వస్తాయి.

సాధారణంగా చేతి, కాలివేళ్లపైన, మోకాళ్లపైన, కొన్నిసార్లు అరికాలిలో కూడా పులిపిర్లు వస్తాయి. వీటిని ప్లాంటార్ వార్ట్స్ అంటారు. ఈ పులిపిర్లు కందిబద్దల్లాగా కాకుండా నల్లటి మచ్చల్లాగా ముఖంపైన, కాళ్లపైన గుంపులుగా ఎక్కువ సంఖ్యలో వస్తాయి. వీటిని ప్లేన్ వార్ట్స్ (వెరుకా ప్లానా) అంటారు.

పులిపిర్ల వలన కొన్నిసార్లు ఎటువంటి ఇబ్బందీ ఉండదు. కాని కొన్నిసార్లు దురద పెట్టడం, వాటినుండి రక్తం కారడం, విపరీతమైన నొప్పి వంటి లక్షణాలు ఉంటాయి. కొందరు పులిపిర్లను కత్తిరించి తీసేయడం, కాల్చడం చేస్తుంటారు. అయినా చాలా సందర్భాలలో మళ్లీ మళ్లీ వస్తూనే ఉంటాయి. కాబట్టి పులిపిర్ల చికిత్స కోసం పైన చెప్పిన పద్ధతులు పాటించడం కంటే ఇంటర్నల్ మెడికేషన్ ద్వారా మళ్లీ మళ్లీ రాకుండా నివారించవచ్చు.

హోమియోపతిలో పులిపిర్లను నివారించడం కోసం మంచి మందులు ఉన్నాయి. వీటి వలన ఏ విధమైన బాధ, నొప్పి లేకుండా శాశ్వతంగా తొలగించవచ్చు.

పులిపిర్లు ఉన్న భాగాన్ని బట్టి మందులు వాడవచ్చు.

ముఖంపైన – నైట్రిక్ యాసిడ్, తూజా

చేతులు, భుజాలపై – బెరైటా కార్బ్, కాల్కేరియా, సల్ఫర్

చేతివేళ్లపై – లాక్ కెనిమమ్, ఫెర్రమ్, ఫ్లోరిక్ ఆసిడ్, రస్టాక్స్, డల్కమారా

అరచేతిలో వచ్చే పులిపిర్ల కోసం– అనకార్డియమ్, నేట్రమ్ మూర్, ఫెర్రమ్ పిక్రికమ్

పాదాలలో– సైలీషియా, సిపియా, లైకోపోడియం, మెడీరినమ్

**అదేవిధంగా పులిపిర్ల లక్షణాలను బట్టి:–**

● దురదతో కూడిన పులిపిర్లకు– కాలీకార్బ్, నైట్రిక్ ఆసిడ్, సిటీనా, ● రక్తం కారుతున్న పులిపిర్లకు– కాస్టికమ్, నైట్రిక్ ఆసిడ్, రస్టాక్స్, తూజా ● నొప్పితో కూడిన పులిపిర్లకు– టొలిస్టా, కాస్టికమ్, గ్రాఫైటిస్

ఈవిధంగా అన్నిరకాలైన పులిపిర్లను పూర్తిగా నయం చేయవచ్చు. తూజా 30 పొటెన్సీలో, నైట్రిక్ ఆసిడ్ 30 పొటెన్సీలో రోజు విడిచి రోజు – వారంరోజుల పాటు వాడి 15రోజులు గ్యాప్ ఇవ్వండి. తర్వాత రిపీట్ చేయండి.



నాకు 70 ఏళ్ళు. గత ఆరు నెలలుగా మూత్రంలో రక్తం పోతోంది. నొప్పి, మంట వంటి బాధలేమీ లేవు. యూరాలజిస్ట్‌కి చూపిస్తే స్కానింగ్ చేసి యూరిన్ బ్లాడర్‌లో ట్యూమర్ ఉంది, సర్జరీ చేసి తొలగించాలి అన్నారు. మరో డాక్టర్‌కి చూపించినా అదే అన్నారు. కానీ నాకు షుగర్, బీ.పి. ఉన్నాయి ఈ వయసులో సర్జరీ చేయించుకోవడం కష్టం అని ఆలోచిస్తున్నాను. హోమియో మందుల ద్వారా ట్యూమర్ తగ్గే అవకాశం ఉంటే మందులు తెలియజేయండి.

– పి.ఎస్.ఎన్.రెడ్డి, అనపర్తి

నొప్పి, రక్తం, మళ్లీ మళ్లీ మూత్రం రావడం వంటి లక్షణాలు బినైన్ ట్యూమర్‌లలో కూడా జరగొచ్చు. వీటిని హోమియో మందుల ద్వారా నియంత్రించవచ్చు. బినైన్ ట్యూమర్ వలన ప్రాణాపాయ పరిస్థితులు సాధారణంగా రావు. మాలిగ్నెంట్ ట్యూమర్‌లు రక్తప్రసరణ ద్వారాగాని, లింఫ్ ప్రసరణ ద్వారాగాని వేరే అవయవాలకు చేరతాయి. ఇవి ప్రాణాంతకమైనవి. అయితే మాలిగ్నెంట్ ట్యూమర్ ఉన్నప్పటికీ స్టేజెస్‌ను బట్టి హోమియో వైద్యవిధానంలో చికిత్స ఉంటుంది. మీ విషయంలో మూత్రాశయానికి సంబంధించిన ట్యూమర్లు కూడా దాని బారిన పడ్డ లేయర్స్‌ను, అవయవాలను బట్టి దాని తీవ్రతను దశలుగా విభజించవచ్చు. ● స్టేజ్ 1: క్యాన్సర్ కణాలు మూత్రాశయంలోని గోడలపైన, కింద ఉన్న లేయర్‌లోకి వ్యాపించడం, ● స్టేజ్ 2: క్యాన్సర్ కణాలు మూత్రాశయం కండరాల వరకు వ్యాపించి ఉంటాయి. ● స్టేజ్ 3: క్యాన్సర్ కణాలు మూత్రాశయం కండరాలతోపాటు పక్కనే ఉన్న వేరే కణజాలానికి, ప్రోస్టేట్ గ్రంధి వరకు వ్యాపించడం, స్త్రీలలో గర్భాశయం, యోని వరకు వ్యాపించడం ● స్టేజ్ 4: క్యాన్సర్ కణాలు పొత్తికడుపు, ఉదరంలోకి వ్యాపించడం, లింఫ్ గ్రంథులు ఈ కణాల బారిన పడటం, కొన్నిసార్లు మెటాస్టాసిస్ ద్వారా క్యాన్సర్ కణాలు ఊపిరితిత్తులకు పాకి వాటిలో కూడా విచ్ఛిన్నం మొదలవుతుంది.

స్టేజ్ 0, స్టేజ్ 1, స్టేజ్ 2 లలోఉన్న క్యాన్సర్‌ను హోమియో మందుల ద్వారా అదుపులో ఉంచగలగడమే కాకుండా, రోగి జీవిత కాలాన్ని పెంచవచ్చు. అంటే క్యాన్సర్ కణాలు ఆ అవయవం కండరాలకు వ్యాపించిన దశలో వరకు హోమియో వైద్యవిధానం ద్వారా మంచిఫలితాలను పొందవచ్చు. స్టేజ్ 3, స్టేజ్ 4, అంటే క్యాన్సర్ ఒకసారి మెటాస్టాసిస్ ద్వారా వేరే అవయవాలకు వ్యాపించినప్పుడు, లింఫ్ గ్రంథులు కూడా వీటి బారిన పడినప్పుడు కేవలం హోమియోవైద్యం ద్వారా వాటిని అదుపులో ఉంచడం దాదాపుగా సాధ్యంకాదు.

పై అవయవానికి సంబంధించిన ట్యూమర్ అయినప్పటికీ శస్త్రచికిత్స ద్వారా తొలగించిన తర్వాత లేదా కీమోథెరపీ జరిగిన తర్వాత కూడా మళ్లీ వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి తిరగబెట్టే అవకాశం నుంచి కాపాడుకోవడానికి కీమోథెరపీ తరవాత హోమియోపతి మందులు వాడటం మీరు ప్రస్తుతం ఫాస్ఫరస్ 200 పొటెన్సీలో రోజుకు ఒక డోసు వాడటం వలన రక్తం పోవడాన్ని అరికట్టవచ్చు.

మీ సాధారణ ఆరోగ్య సమస్యలకు హోమియో చికిత్సా విధానంలో
సలహాల కోసం రాయండి:
మా చిరునామా: హోమియో కౌన్సెలింగ్,
సాక్షి ఫ్యామిలీ, సాక్షి తెలుగు దినపత్రిక, 6-2-249/1,
సాక్షి టవర్స్, రోడ్ నంబర్-1, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
ఇ-మెయిల్: health@sakshi.com
(గమనిక: మెయిల్‌లో పంపేవారు సబ్జెక్ట్‌లో homeo అని రాయండి)